# గంజాయి అక్రమ రవాణాను

## అడ్డుకున్న మహబూబాబాద్ పోలీసులు



**మహబూబాబాద్ టౌన్ మార్చి 06, నవభూమి:** మహబూబాబాద్ రూరల్ పోలీసులు గంజాయి అక్రమ రవాణాను అడ్డుకొని 5,05,100 రూపాయల విలువ గల 10 కిలోల 102 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.గురువారం మధ్యాహ్నం 03:30 గంటలకు, పై అధికారుల ఆదేశాల మేరకు శనగపురం రోడ్డులోని బాలాజీ గార్డెన్ క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా బ్యాగ్‌తో పారిపోతుండగా పోలీసులు అతడిని పట్టుకుని విచారించగా, అతను ఒడిశా రాష్ట్రానికి చెందిన బరున్ బరడ్ వయసు25, వృత్తి కూలి, నివాసం బడఖరిడ, బానే మండలం, గంజాం జిల్లా అని గుర్తించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా, ఒడిశాలో గోపాల్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, సూరత్‌లో అధిక ధరకు అమ్మే ప్రయత్నంలో భాగంగా మహబూబాబాద్‌కు చేరుకున్నాడు.మహబూబాబాద్ రైల్వే స్టేషన్ వద్ద తనిఖీలు జరుగుతున్న సమాచారం అందుకుని, రైలును విడిచిపెట్టి, తొర్రూర్ మార్గంగా వరంగల్ వెళ్లేందుకు ప్రయత్నించిన నిందితుడు, పోలీసుల తనిఖీలను చూసి పారిపోగా, వెంటనే అదుపులోకి తీసుకున్నారు.రూరల్ ఎస్ఐ వి.దీపిక నేతృత్వంలో పోలీసులు నిందితుడిని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎఎస్ఐ జాకీర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి, 10.102 కిలోల గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రూరల్ సీఐ పి.సర్వయ్య నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.గంజాయి రవాణాను అడ్డుకుని, నిందితుడిని అరెస్ట్ చేసిన రూరల్ సీఐ పి.సర్వయ్య, ఎస్ఐ దీపిక, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## బీజేపీ పార్టీ ఆ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల

# విజయోత్సవ సంబరాలు

- పార్టీ కార్యకర్తల బలమే నేటి గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల విజయం
- బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి

**కాటారం,మార్చి 6 నవభూమి ప్రతినిధి:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థి చిన్న మల్లై అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భంగా బీజేపీ కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ లో గురువారం రోజున సాయంత్రం బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరు కలిసి బాణాసంచా కాల్చి, మిటాయిలు తినిపించుకుని ఒకరి ఒకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ విజయం మోడీ విజయం అని,బీజేపీ పార్టీ ని ఆదరించి అఖండ మెజారిటీ ఇచ్చిన విద్యా వంతులకు ధన్యవాదములు తెలియజేసారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లో బీజేపీ అభ్యర్థి విజయం రాబోయే ఎన్నికల లో బీజేపీ విజయానికి తొలి మెట్టు అని అన్నాడు.ఈ ఎన్నికలలో అధికార పార్టీ డబ్బు సంచులు పంచిన కూడా విద్యావంతులు ధర్మం వైపు నిలబడ్డారని అన్నారు.ఈ ప్రాంత శాసనసభ్యులు ఇసుక లారీలను బందు చేస్తా అని,ఈ ప్రాంత వనరులు ఈ ప్రాంతం వాళ్ళు ఉపయోగించుకోవాలి అని చెప్పి ఎన్నికలలో గెలిచి ఇప్పుడు ప్రజలను మర్చిపోయారు అని, మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉండి రూపొందించిన హామీలను అమలు చేయాలి అని అన్నారు.విజయం స్ఫూర్తి తో గ్రామ గ్రామాన బీజేపీ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో నిలబడి అధిక స్థానాలు సాధిస్తాం అని అన్నారు. రాబోయో రోజులలో ఉపాధ్యాయ,నిరుద్యోగ, యువతకి సంబందించిన సమస్యలపై ఉద్యమాలు చేస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్,ఫిల్మ్ సెన్సర్ బోర్డు మెంబెర్ దుర్గం తిరుపతి,మాజీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి,గంట అంకయ్య,సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీశైలం,బొంతల రవి,డోలి అర్జయ్య,చీర్ల తిరుపతి,పరతిరెడ్డి హన్మయ్య,ఆత్మకూరి స్వామి యాదవ్,చీర్ల అశోక్ రెడ్డి, గండు మల్లారెడ్డి,బండి రమేష్, వేముల రమేష్,పెంట మధు, కట్టేకోళ్ల పర్వతాలు,బొడ్డు ఆశయ్య,మంతెన సతీష్, ముద్రకోళ్ల సుధాకర్,గంట అంకయ్య, వెన్నగంటి మల్లారెడ్డి,ఇంజమూరి సదానందం,జోడు రాజు తదితరులు పాల్గొన్నారు.






# నవభూమి వరంగల్

అనుబంధం

07 మార్చి ,2025 శుక్రవారం పేజిలు:4

www.epaper.navabhoomi.in


## 16న ఘనపూర్ (స్టేషన్) నియోజక వర్గంలో

# ముఖ్యమంత్రి పర్యటన

- సీఎం చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- సంబంధిత పనులను వేగవంతం చేయాలి
- మాజీఉపముఖ్యమంత్రి,ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 6** ఈనెల16న స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంఖు స్థాపనలకు పర్యటన ఉన్నదని. ఈకార్యక్రమాన్ని ప్రజలు అధికారులు,నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి పిలుపు నిచ్చారు. గురువారం, ఈనెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఘనపూర్ (స్టేషన్) పర్యటనకు రానున్ననేపథ్యంలోచేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్(రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్లతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు ఆర్డీఓలు, జిల్లా అధికారులు,పోలీసుఅధికారులుసంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు.ఈసందర్భంగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు మాట్లాడుతూ,దాదాపు816 కోట్ల రూపాయలతో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి వివిధ కార్యాలయాలు పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని,అందుకు సంబంధించిన వాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు.వంద పడకల ఆసుపత్రి, యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల,ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్,సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం, విద్యుత్ సబ్ స్టేషన్, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు,పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయలకు శంకుస్థాపనలు చేయనున్నారని, ఇందుకు గాను ప్రణాళికాబద్ధంగా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలఅధికారులకు సూచించారు.మహిళా సాధికారత దిశగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ లకు శంకుస్థాపనకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఆయా పనులను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించడంజరుగుతుందనివెల్లడించారు. అలాగే తగు జాగ్రత్తలతో అన్ని ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాలని, ఈపర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్న, ఏసీపీ భీం శర్మ, పీడీ డిఆర్డిఓ వసంత, డిఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డిపిఓ స్వరూప, హౌసింగ్ పీడీ మాత్రు నాయక్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, వివిధశాఖల జిల్లాఅధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, తహసీల్దార్లు,ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 31 వరకు మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తుల పొడిగింపు

### జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి విక్రమ్ కుమార్

**జనగామ నవభూమి ప్రతినిధి** మార్చ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో2025-26 విద్యా సంవత్స రానికి గాను గురుకులపాఠశాలకళాశాలల్లో 5 నుండి 8వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందేందుకు మార్చి, 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి విక్రమ్ కుమార్ తెలిపారు.అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఫోన్ నెంబర్ 9346677568, 9441903130, 9912230123 లకు గాని దగ్గర్లోని మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్స్ లను సంప్రదించాలన్నారు.

# ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల కోడ్ ఎత్తివేత

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్6** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఫలితాలు వెలువడిననేపథ్యంలో ఎన్నికల కోడ్ను ఎత్తేశారని ఈమేరకు జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి, రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో జిల్లాలోఎన్నికల ప్రవర్తననియామావళి కింద ఉన్న ఆంక్షలను ఎత్తివేసినట్లు వెల్లడించారు.జనవరి 29 నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందేనని గుర్తు చేశారు..

# మహబూబాబాద్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్లో గిరిజన బాలురకు అడ్మిషన్లు

**మహబూబాబాద్ టౌన్ మార్చ్ 06, నవభూమి:** 2025-26 విద్యా సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సెలక్షన్లు నిర్వహించనున్నారు. ఈ మేరకు ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకుడు దేశీరాం ఓ ప్రకటన విడుదల చేశారు. మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడలో గిరిజన బాలురకు 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. 5వ తరగతిలో 40, 6వ తరగతిలో 6, 7వ తరగతిలో 8, 8వ తరగతిలో 6, 9వ తరగతిలో 5, 10వ తరగతిలో 16 సీట్లు ఉన్నాయి.బ్యాటరీ టెస్టులు మార్చి 17 నుంచి మార్చి 23 వరకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ, పాకాలలో నిర్వహించనున్నారు. దరఖాస్తులు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ, పాకాల % డ% పి.ఎం.ఆర్.సి. మహబూబాబాద్లో అందుబాటులో ఉంటాయి. దరఖాస్తుల గడువు మార్చి 15 వరకు ఉంది.అడ్మిషన్కు గిరిజన బాలురై ఉండాలి. 5వ తరగతిలో చేరేందుకు వయసు 9 నుంచి 11 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న వారు అర్హులు. వాటర్ స్పోర్ట్స్ స్కూల్, బోయినపల్లి, హైదరాబాద్ లో 5వ తరగతికి బాలికలకు 20 సీట్లు, బాలురకు 20 సీట్లు కేటాయించారు. సెలక్షన్ మార్చి 19న బోయినపల్లిలో నిర్వహించనున్నారు.ఉమ్మడి జిల్లాకు గిరిజన బాలుర సెలక్షన్లు మార్చి 26 నుంచి మార్చి 28 వరకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ పాకాల, కొత్తగూడలో నిర్వహించనున్నారు.ఇతర వివరాలకు 9492440710, 9492440711, 8520034964, 9866644112 నంబర్లను సంప్రదించవచ్చు.

# ఏజెన్సీ గ్రామాలలో అక్షరాస్యత

## అవగాహన కల్పిస్తున్న దొబ్బలపాడు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

- 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్ల ప్రారంభం
- దరఖాస్తుల స్వీకరణ
- మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ భూక్యా రవి నాయక్





**మహాముత్తారం మార్చి6 నవభూమి:** మహాముత్తారం మండలంలోని దొబ్బలపాడు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు ఏజెన్సీ మారుమూల గ్రామాలలో విద్య,వివేకం, అక్షరాస్యత పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మారుమూల గ్రామాలు యత్నరం, కనుకునూరు, రెడ్డిపల్లి, సింగంపల్లి అటవీ ప్రాంత గ్రామాలలో ఉపాధ్యాయులు పర్యటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భూక్య రవి నాయక్ మాట్లాడుతూ... ఏజెన్సీ మారుమూల గ్రామాలలోని ప్రజలు చదువుకోలేక వారి పిల్లలకు కూడా సరియైన చదువును చదివించలేక నిత్య కూలీలుగా మార్చడం సరైన పద్ధతి కాదని అన్నారు. దొబ్బలపాడు ఆదర్శ పాఠశాలలో 2025- 26 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనవని మారుమూల గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. దొబ్బలపాడులో 2013 -14 సంవత్సరం నుండి ఆదర్శ పాఠశాల చక్కని ఇన్ఫ్రాస్ట్రక్చర్, బిల్డింగ్, ఆటస్థలం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన మొదలగు అన్ని వసతులతో 6 నుండి ఇంటర్ వరకు విద్యను అందిస్తున్నదని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని వివిధ గ్రామాల ప్రజలకు ప్రిన్సిపాల్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు కుందారపు శంకర్, పున్నంచందర్, అర్జున్, సునీల్, రజిత, తేజ, స్రవంతి, జ్యోతేశ్వరరావు మరియు వివిధ గ్రామాల ప్రజలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# రంజాన్మాసం ఎంతో పవిత్రమైనది



జనగామ డీసీపీ రాజమహేంద్ర

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 6** రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ అన్నారు. ఈసంధర్బ%శీ%గా గురువారం పట్టణ కేంద్రంలోని గిర్నిగడ్డలో ఏక్ మినార్ మక్కా మసీద్ యందు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ దావత్ను మసీద్ ప్రెసిడెంట్ మహ్మద్ జమాల్ షరీఫ్ న్యాయవాది ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈఇఫ్తార్ కార్య క్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్తో పాటు ఏసీపీ నితిన్ పంధార్ చేతన్, సిఐ . దామోదర్ రెడ్డి, ఎస్ఐ రాకేష్ ఇతర ముస్లిం పెద్దలు హాజరైనారు. ఈసందర్భాన్ని పురస్కరించుకొని జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ, ముస్లింలకి ఎంతో పవిత్రమైనటువంటి ఈరంజాన్ నెల మాసం చాలా గొప్పదన్నారు ప్రపంచ మానవాళికి శాంతిని చేకూర్చే మహమ్మద్ ప్రవక్త బోధనలు అనుసరించే పద్ధతులను పాటిస్తూ నెలరోజులు ఉపవాస దీక్షతో ఉండి ఎంతో భక్తి శ్రద్ధలతో ఉండి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ అల్లాకు పీతి పాత్రులుగా ఉంటారన్నారు. భారత దేశంలో హిందూ ముస్లింలు కలిసిమెలిసి గంగా జమున తహజీత్ లాగా కలిసిపోయి మతసామరస్యాన్ని కలిగి ఉంటారని , దేశ సమైక్యతను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని, అప్పుడే దేశం సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఈపవిత్ర రంజాన్ మాసంలో జకాత్, ఫిత్రా ఇతర అనేకమైన దానగుణాలతో తోటి వారికి సహాయపడుతూ అందరిని సంతోష పరిచే విధంగా ఉంటారని కొనియాడారు. అనంతరం ఏక్ మినార్ మక్కా మసీద్ ముతవల్లి జమాల్ షరీఫ్ అడ్వకేట్ , ముస్లిం డెవలప్మెంట్ అధ్యక్షులు జమాల్ షరీఫ్ మాట్లాడుతూ,ఏక్ మినార్ మక్కా మసీదులో 5 రోజుల షబీన పూర్తి చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఈఇఫ్తార్ విందుకి ,డిసిపి ఏసిపి, సిఐలు హాజరు కావడం భక్తులకు ఎంతోఆనందాన్నిచ్చిందని తెలిపారు. ఈపవిత్ర మాసం ఎంతో గొప్పదని ఈమాసంలో చేసే ప్రతి పనికి అల్లాహ్ సంతోషిస్తూ వారిని సుఖసంతోషాలతో ఉంచుతారన్నారు. ఈకార్యక్రమంలోఅంకుశావలి, తహసీన్ ,ఖలీల్, అహ్మద్ షరీఫ్, కలీముద్దీన్, ముజ్జు,ఆసీఫ్,అజీమ్, అలిమ్, గాలిబ్, మొహియుద్దీన్, సలీముద్దీన్ , ఖాజా ముజ్జ హిదుద్దీన్, ఇర్షాద్, అబ్దుల్ మన్నాన్, సల్మాన్ ,ముఫ్తీ మౌలానా అన్సర్, ఆశిప్,గౌసి ఇక్బాల్,ఇనాయత్ తదితరులుపాల్గొన్నారు

# సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 6** ఈనెల16న తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో భాగంగా రఘునాథ్ పల్లి మండలం, గోవర్ధనగిరి గ్రామ పరిధిలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలన్ని సీఎం సభా ఏర్పాట్లకోసంమాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ఏర్పాట్లకు అనువుగా ఉంటుందా,? ప్రధాన వేదిక ఎక్కడ ఏర్పాటు చేయాలి,? పార్కింగ్ ఎక్కడ ఉండాలి? అనే అంశాలపై అధికారులు, నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్6** జఫర్గడ్ మండల కేంద్రంలో స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాజీ ఎంపీటీసీ మంచాల భారతమ్మ మేన కోడలు అనుష సాయికుమార్ యాదవ్ వివాహమహోత్సవానికిగురువార%శీ% మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతన వధూవరులనుఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతి నిధులు,నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.
మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహిళా సదస్సు

## లేబర్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్

**(శ్రీరంగాపూర్- నవ భూమి)** మండల కేంద్రంలో వనపర్తి జిల్లా లేబర్ ఆఫీస్ వారి ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ గ్రామానికి సంబంధించిన లేబర్ కార్డు కలిగివున్న వారికీ ఉచిత హెల్త్ చెకప్ తేది: 07/03/2025 శుక్రవారం ఉదయం 07:00 గం,,ల నుండి మధ్యాహ్నం 12:00 గం,,ల వరకు శ్రీరంగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర లేబర్ కార్డు ఉన్న వారికి ఉచిత హెల్త్ చెకప్ చేయబడును అదేవిధంగా హెల్త్ చెకప్ చేయుంచుకున్న వారికి ఉచిత లేబర్ ఇన్సూరెన్స్ మరియు లేబర్ కార్డు అప్డేట్ చేయడం జరుగుతుంది, కాబట్టి గ్రామంలో లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు, ఆధార్ కార్డు తీసుకోని గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గరకు రాగలరు, సకాలంలో హాజరై ఈ అవకాశం సద్వినియోగం చేసుకోగలరని ఒక ప్రకటనలో లేబర్ ఆఫీస్ వారు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన- కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి మార్చి 6 (నవభూమి) :**ఈ రోజు తొర్రురు మండలంలోని శ్రీనివాస్ గార్డెన్లో తొర్రురు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి గారి కూతురు వివహమహొత్సవా వేడుకలో పాల్గొని వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన..మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డిమండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు



### మహిళా సదస్సును విజయవంతం చేయండి

# టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత



**మహబూబాబాద్ టౌన్ మార్చి 06,నవభూమి:** అంతర్జాతీయ మహిళా పోరాట దినం సందర్భంగా మార్చి 8న తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా సదస్సును విజయవంతం చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత పిలుపునిచ్చారు. మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను టి పి టి ఎఫ్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా స్త్రీ సామాజిక, ఆర్థిక, రాజకీయ చిత్రపటంలో వ్యవస్థాపరమైన చెప్పుకోదగ్గ మార్పులు కనిపిస్తున్నాయని, దీని వెనుక దశాబ్దాల పోరాటాలు ఉన్నాయన్నారు. అయినప్పటికీ ఈ మార్పులు కేవలం బాహ్య పరమైనవేనని, ఇదంతా ఒక మిద్య అని పేర్కొన్నారు. స్త్రీలు వ్యక్తిగతంగా లింగ వివక్షకు గురికాకుండా సమాన విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడంలో వ్యవస్థాపరమైన మార్పులు వచ్చినప్పటికీ ఇంకా పని ప్రదేశాలలో మహిళలకు సురక్షిత వాతావరణం లేదని, పని వేళల్లో, రవాణాలో మహిళలు సాఫీగా ఉద్యోగం చేసే, ప్రయాణించే పరిస్థితులు లేకపోవడం బాధాకరమని అన్నారు. స్త్రీ అభివృద్ధే దేశాభివృద్ధి అనే నినాదంతో మార్చి 8 అంతర్జాతీయ మహిళా పోరాట దినాన్ని ఒక సామాజిక బాధ్యతగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రజల ముందుకు తీసుకువస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మార్చి 8న తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా సదస్సులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, జిల్లా బాధ్యులు రాచకొండ ఉపేందర్, సీనియర్ కార్యకర్తలు సోమ విష్ణువర్ధన్, కె గిరిజ, బి అంజయ్య, గణపురం బిక్షపతి, సజ్జనము విద్యాసాగర్, గుండ్ల విజయ్ కుమార్, కే వెంకటేశ్వర్లు, తీగల రమేష్, గునిగంటి శ్రీను, విఎండి రఫిక్, జి సరిరాం, బి ప్రకాష్ పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఉన్న స్థలాలకే ప్రభుత్వ అనుమతులు

- మార్చి31లోగా ఎల్ఆర్ఎస్కు రుసుము చెల్లించిన వారికే 25శాతం తగ్గింపు
- సమాచారం అందించేందుకు ఎస్ఎంఎస్లతో. హెల్ప్ డెస్కును వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 6** ఎల్ ఆర్ ఎస్ ఉన్న స్థలాలకే ప్రభుత్వ అనుమతులని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ పై అవగాహన కల్పించేందుకు సంబంధిత అధికారులతో మున్సిపల్ ప్రత్యేక అధికారి ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్తో కలిసి జిల్లాకలెక్టర్ రియల్ ఎస్టేటర్లకు భూవిక్రయ దారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో62వేల దరఖాస్తులు ఎల్ఆర్ఎస్కువచ్చాయన్నారు అదేవిధంగా మున్సిపాలిటీలో16వేల దరఖాస్తులు వచ్చాయని, అందులో 3వేల దరఖాస్తులను పరిష్కరించామన్నారు. అనధికార వెంచర్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయినవారు మిగతా ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు ఎల్ఆర్ఎస్కు రుసుము చెల్లించినచో 25శాతం రాయితీసదుపాయం వర్తిస్తుందని ఆన్నారు. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్చి31లోగాఈసేవలను పొందవచ్చునన్నారు. మున్సిపల్ కలెక్టరేట్ కార్యాలయాలలో హెల్ప్ డెస్కు పెట్టామని, సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్లోసహాయ కేంద్రం నెంబర్ 9948187334, జనగామ పురపాలక సహాయ కేంద్రం నెంబర్ 8978207205 లో సంప్రదించవచ్చునని తెలియజేశారు. ఎస్ఎంఎస్లు రాకపోయినా హెల్ప్ డెస్క్ ల ద్వారా సమాచారం పొంద వచ్చునన్నారు. ఎల్ఆర్ఎస్ కొరకుచేసుకున్న దరఖాస్తులలో చెల్లించిన సొమ్ములో తిరస్కరణ పొందిన దరఖాస్తులకు10శాతం మినహాయింపు చేసి మిగతా నగదు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. లేఅవుట్ లేని స్థలాలు కొనుగోలుచేసి సమస్యలు తెచ్చుకో రాదన్నారు. స్థలాల పట్ల ప్రజలకు భద్రత ఇస్తూ తగిన న్యాయం చేకూర్చాలన్నారు మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ కు రుసుము చెల్లించిన వారికే డిస్కౌంట్ పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎల్ ఆర్ ఎస్ చేసుకునేవారికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో కూడా హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రియల్ ఎస్టేటర్లు ఎల్ఆర్ఎస్ పై వేసిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ అపోహలను సందేహాలను నివృత్తి చేశారు. ఈసమా వేశంలో మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జనగామ ఆర్డిఓ గోపి రామ్, డిటిసిపిఓ వీరస్వామి, జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, రవీందర్, సబ్ రిజిస్టార్లు తాసిల్దారులు రియల్ ఎస్టేటర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహిళా సదస్సు

**మహబూబాబాద్ టౌన్ / మహమ్మద్ అక్బర్ , మార్చి 6, నవభూమి:** ప్రపంచవ్యాప్తంగా మహిళలు వివిధ రంగాల్లో ముందుకు వస్తున్నప్పటికీ, ఇంకా సమాజంలో వారి సాధికారతను పూర్తిగా సాధించలేకపోతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. సమానత్వం కోసం మహిళలు దశాబ్దాలుగా పోరాడుతుండగా, కొంతమేరకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో పురోగతి సాధించినా, వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉంది. నేటికీ మహిళలు తమ హక్కులను పూర్తిగా వినియోగించుకునే స్థితికి రాలేదని, ఉద్యోగ విభాగాల్లో పురుష ఆధిపత్యం కొనసాగుతూనే ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. పని ప్రదేశాల్లో మహిళలకు పూర్తి స్థాయిలో భద్రత లభించడంలేదు. పని గంటల్లో సరైన రక్షణ చర్యలు లేకపోవడంతో పాటు రవాణా సౌకర్యాలు కూడా భద్రంగా లేవు. కోల్కతా, ఢిల్లీ, దిశా వంటి అత్యాచార ఘటనలు రాత్రి వేళల్లో మహిళలు ఉద్యోగాలు చేయడం ఎంత భయంకరమైనదో సూచిస్తున్నాయి. మహిళా ఉద్యోగులకు భద్రత, వేధింపులపై చట్టాలు ఉన్నప్పటికీ, అవి సరైన విధంగా అమలవడం లేదు. ఈ నేపథ్యంలో, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్చి 8, 2025న మహిళా సదస్సును నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో మహిళల సమస్యలు, మహిళా సాధికారత, భద్రత, విద్య, ఉద్యోగ హక్కులు వంటి అంశాలపై చర్చించనున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఈ సదస్సు ద్వారా మహిళల సాధికారతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సదస్సు మార్చి 8, 2025న మహబూబాబాద్లోని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భవన్లో ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అధ్యక్షత వహించనున్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత, పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు పాల్గొననున్నారు. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు జరగనున్న మహిళా సదస్సులో ముఖ్యాంశాలు చర్చించనున్నారు. సీనియర్ నాయకురాలు కె. గిరిజ, రచయిత, విశ్రాంత అదనపు కార్యదర్శి జూపాక సుభద్ర "దశాబ్దాల పోరాటాలు – మహిళాభ్యుదయ పరిణామాలు" అనే అంశంపై ప్రసంగించనున్నారు. తెలంగాణలో మహిళల సాధికారతను పెంపొందించే మార్గాలను ఈ సమావేశంలో చర్చించనున్నారు. మహిళల కోసం సమాన విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగినప్పటికీ, పురుష ఆధిపత్యం ఇంకా కొనసాగుతూనే ఉంది. మహిళా ఉద్యోగులు వేధింపులకు గురికావడం, భద్రతా లోపం ఇంకా ఉన్న సమస్యలు. మహిళల ఆర్థిక స్వావలంబన పెంపొందించేందుకు ప్రభుత్వ చర్యల అవసరం. మహిళా సంక్షేమం కోసం బడ్జెట్ లోపాన్ని తగ్గించి, మరిన్ని నిధులు కేటాయించాలి. లైంగిక దాడులు, వేధింపులపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా మహిళల భద్రతను మెరుగుపర్చడం. ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత, పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు సబియా బాను, రాష్ట్ర కౌన్సిలర్ అయిలబోయిన సువర్ణ, సీనియర్ నాయకురాలు కె. గిరిజ, రచయిత మరియు విశ్రాంత అదనపు కార్యదర్శి జూపాక సుభద్ర తదితరులు పాల్గొననున్నారు. సమానత్వం కోసం మహిళలు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నా, ప్రభుత్వం ఇప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించేందుకు ప్రత్యేక చట్టాలు, వేధింపుల నివారణకు కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. స్త్రీ రక్షణార్థం కేటాయించిన బడ్జెట్ను పెంచి, మహిళా సాధికారతకు మరింత ప్రోత్సాహం అందించాలి. మహిళా సాధికారతపై కేవలం ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం కూడా చైతన్యవంతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. లైంగిక దాడులు, వేధింపులు, వివక్షను నిర్మూలించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. కుటుంబ స్థాయిలోనే బాలికలకు నడిచే మార్గం సులభతరం చేయాల్సిన అవసరం ఉంది. ఈ సదస్సును విజయవంతం చేయాలంటే, మహిళలు, పురుషులు కలిసి మహిళా సాధికారతపై చైతన్యంతో ముందుకు రావాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ అభిప్రాయపడుతోంది. మహిళల భద్రత, వారి హక్కుల కోసం ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరుతోంది. ఈ మహిళా సదస్సు ద్వారా సమాజంలో స్త్రీ సాధికారతపై అవగాహన పెరిగి, మహిళల హక్కుల కోసం మరింత చైతన్యం కలుగుతుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భావిస్తోంది.

# శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి జాతర సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ -14


## శ్రీరంగాపూర్ ప్రీమియర్ లీగ్-14

**శ్రీరంగాపూర్- నవభూమి** మార్చ్ 06 మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి జాతర సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది.మొదటి బహుమతి:30000 రెండవ బహుమతి:20000 తేదీ 07-03-2025 ఉదయం 10:00 గంటలకు లకి ప్రారంభించడం జరుగుతున్నది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల రెవెన్యూ అధికారి (%వీ=ూ%) మురళి గౌడ్, ఎంపీడీవో రవి నారాయణ, %వీజుూ% హనుమంతు, మరియు %ూ ×% రామకృష్ణ మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీపీ,మాజీ సర్పంచ్ లు , మాజీ ఎంపిటీసీ లు, మాజీ వార్డు సభ్యులు, మండల ముఖ్య నాయకులు , సీనియర్ క్రీడాకారులు మరియు టర్నమెంట్ కి సహకరించిన దాతలు, యువకులు, గ్రామ పెద్దలు, ప్రతీ ఒక్కరు కూడా పాల్గొనవలసిందిగా నిర్వాహకులు ఒక ప్రకటనలో కోరారు.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి అండగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



**కల్వకుర్తి,మార్చ్ 6,నవభూమి:-** రంగారెడ్డి జిల్లాలోనే పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ట్రస్ట్ ఏదైనా ఉందంటే అది కడ్తాల్ మండలంలోని జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అని చెప్పుకోవచ్చు. ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ నిరంతరం ప్రజాసేవ చేస్తూ ప్రజలతోనే మమేకమవుతూ వారికి ఏ కష్టం వచ్చినా తన సొంత కష్టంగా భావించి ట్రస్టు ద్వారా అనేక పేద ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అనేది పేద ప్రజలకు అండగా ఉంటుందనే భరోసాను కల్పిస్తున్నారు. పేదింటి టి ఆడపిల్లల పెళ్లిలకు మేనమామ కట్నం కింద 21000 తో పాటు పట్టుచీరను కానుకగా అందిస్తున్నారు. తాజాగా మైసిగండి గ్రామానికి చెందిన కేతావత్ నీలా రెద్య దంపతుల కుమార్తె అశ్విని వివాహానికి 21000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ హరిచంద్ నాయక్ మాజీ ఎంపిటీసీలు సక్రి ప్రియా రమేష్ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయకులు రవి రాజా శ్రీను గోపాల్ రాజశేఖర్ గోపాల్ బిక్కు మల్లేష్ హిరా రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పీఆర్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ, వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు

- పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ విజయం
- యావత్ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగులకు శుభ సూచకం
- మండల అధ్యక్షులు శ్రీ వసంతపురం రాజు

**శ్రీరంగాపూర్- నవభూమి** ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి అఖండ మెజారిటీతో విజయదుందుభి మోగించిన సందర్భాన్ని పురస్కరించుకొని పీఆర్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు శ్రీ వసంతపురం రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ నాయిని విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక సింగిల్విండో భవనంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు.సమస్య సాధకునికి ఎమ్మెల్సీ పట్టాభిషేకం చేశారని. ఇట్టి సందర్భాన మండల అధ్యక్షులు శ్రీ వసంతపురం రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన రెండవ పీఆర్సీ కమిషన్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేవలం 7.5% ఫిట్మెంట్ సిఫార్సు చేయగా దాన్ని 30% శాతానికి పెంచిన ఘనత కేవలం పీఆర్టీయు టీఎస్ సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న పింగళి శ్రీపాల్ రెడ్డి కృషే అన్నారు.నేడు రాష్ట్రంలో ఇప్పటికే పెండింగ్లో ఉన్న 5 డీఏలతో పాటు మెరుగైన పీఆర్సీ సాధనకు, అదేవిధంగా ఓల్డ్ పెన్షన్ సాధనే ధ్యేయంగా చట్ట సభల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల గొంతుకై పోరాడుతారన్నారు. త్వరలో ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి, మెప్పించి ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలను సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివశంకర్ యాదవ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జయంత్ రెడ్డి , పెబ్బేరు మండల అధ్యక్షులు దాసరి చిన్న రాములు, శ్రీరంగాపూర్ మండల కార్యవర్గ సభ్యులు శ్రీ దామోదర్ బాబు, మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నాగేంద్రం గౌడ్, ప్రాథమిక కార్యకర్తలు రవిందర్ రెడ్డి, శ్రీ మేఘా రెడ్డి, ఎల్లస్వామి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల ఆస్తులు రక్షించాలి

## సబ్ కలెక్టర్ అమిత్ కు విహెచ్పి వినతి




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 6:-** హిందూ దేవాలయాల ఆస్తులను పరిరక్షించాలని కోరుతూ గురువారం స్థానిక సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవాలయ భూములు, భవనాలు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. కొంతమంది హౌసింగ్ బోర్డు కాలనీ ఎస్వీ కన్వెన్షన్ వెనుక ప్రభుత్వ భూమిలో మసీదు నిర్మిస్తున్నారన్నారు. శ్రీనివాస్ టాకీస్ పక్కన ప్రభుత్వ భూమి ముస్లింలు ఆక్రమించారని ఆరోపించారు. కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విహెచ్పి విభాగ్ కార్యదర్శి జి.సుధాకర్, సత్సంగ్ ప్రాముఖ్ ఆర్.శ్రీనివాస్, రమేష్, సంపత్, నవతేజ్ లున్నారు.

## టీఎస్ ఐసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల..

**నల్గొండ-నవభూమి** తెలంగాణ వ్యాప్తంగా ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే టీఎస్ఐసెట్-2025 ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ వచ్చేసింది. ఇవాళ నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, టీఎస్ ఐసెట్ కన్వీనర్, ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవిలు విడుదల చేశారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి సహకారంతో నల్గొండ నుండి మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే టీఎస్ ఐసెట్ 2025-26 ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియ ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 10న ప్రారంభమై మే 3 తో ముగుస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.సంబంధిత అర్హత కలిగిన విద్యార్థులంతా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఆడిట్ డాక్టర్ వై ప్రశాంతి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంబీఏ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ మిర్యాల రమేష్ కుమార్, డాక్టర్ లక్ష్మీప్రభ ,డాక్టర్ శ్వేత, డాక్టర్ జే.సురేష్ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ అరుణప్రియ, కామర్స్ విభాగం ప్రొఫెసర్లు సరిత శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణలో కూల్చివేతలు ప్రారంభం

## తామే కూల్చుకుంటామనడంతో ఆపిన అధికారులు

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 6:-** కోదాడ - జడ్చర్ల జాతీయ నాలుగు రహదారి నంబర్ 167(ఫోర్ వే) నిర్మాణంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు మున్సిపల్ టౌన్ ప్లానింగ్, జాతీయ రహదారి శాఖ పోలీసు బందోబస్తు గురువారం సాయంత్రం కూల్చివేత పనులు జెసిబితో చేపట్టారు. కొన్ని దుకాణాల ముందు భాగం తొలగించారు. దీంతో స్పందించిన దుకాణదారులు, భవనాల యజమానులు తామే మార్కింగ్ చేసిన మేర భవనాలను తొలగించుకుంటామని పేర్కొనడంతో ఆపి వేశారు. డివైడర్ నుండి ఇరు వైపులా 50 అడుగుల మేర ఉండాలని, మార్కింగ్ చేసిన మేర తొలగించాలని తొలగించాకుంటే తాము తొలగిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఇఇ వెంకన్న, టీపిఎస్ అంజయ్య, ఒన్ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున, జాతీయ రహదారి అధికారులు పాల్గొన్నారు.







